andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
నిజామాబాద్
జిల్లా వార్తలు
3
శుక్రవారం 5 సెప్టెంబరు 2025







కూలిపోయిన వంతెనను పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

రాకపోకలను పునరుద్ధరించాలి

- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- ఎరువులు పక్కదారి పట్టించే వారిపై చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

సిరికొండ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించడంతో పాటు వాహనాల రాకపోకలను జరిగేలా చూడాలని పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ అధికారులను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిన ప్రాంతాలను గురువారం కలెక్టర్ పరిశీలించారు. మండలంలోని కొండూరు శివారులో వరద తాకిడి వల్ల దెబ్బతిన్న బీటీ రోడ్లు, కూలిన హైలెవల్ బ్రిడ్జి, చెక్‌డ్యామ్‌లను పరిశీలించారు. నీటమునిగిన పంటలు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, తెగిన కరెంటు తీగలు, పంటలో వేసిన ఇసుక మేటలను పరిశీలించారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్, ఈఈ శంకర్ నాయక్, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రావు, ఆర్‌అండ్‌బీ ఏఈ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల గోడౌన్ పరిశీలన

యూరియా, ఎరువులను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్‌ను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంట వెంటనే అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి 6
- వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష



బాధిత మహిళా రైతులతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

కలెక్టరేట్‌లో వరదల ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న సీఎం



- కామారెడ్డిలో వంద ఏళ్లలో రాని వరద వచ్చింది
- దెబ్బతిన్న పంటలకు పరిహారం అందిస్తాం
- 15 రోజుల్లో వరద నష్టంపై హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షిస్తా
- కొడంగల్‌తో సమానంగా కామారెడ్డిని అభివృద్ధి చేస్తాం
- యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడండి
- సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

అండగా ఉంటాం..

బాధితులను పలుకరిస్తూ.. ఓదారుస్తూ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

జిల్లాలో వరదలు నానా బీభత్సం సృష్టించాయి. ప్రజలను రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. వరదలతో నష్టపోయి పుట్టెడు శోకంతో ఉన్న బాధితులకు అండగా ఉన్నానంటూ సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తు బాధితులను పలకరిస్తు.. ఓదార్చారు. నష్టంపై బాధిత రైతులకు, ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల సర్వం కోల్పోయామంటూ బాధితులు సీఎం ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. బాధితులను భుజం తడుతూ అన్నివిధాల ప్రభుత్వం ఆదుకోవడమే కాకుండా అండగా ఉంటుందంటూ సీఎం భరోసా కల్పించారు. ఇలా సీఎం రేవంత్‌రెడ్డి వరద బాధితులకు ధైర్యాన్ని నింపారు.

కామారెడ్డి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్‌లో కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ శివారుకు చేరుకున్నారు. అక్కడి నుంచి మొదట లింగంపేట మండలం కుర్దు గ్రామం వద్ద వరదల తాకిడికి వంతెన కొట్టుకుపోవడంతో దాన్ని పరిశీలించారు. అనంతరం మహిళ రైతులను పంట నష్టంపై సీఎం అడిగి తెలుసుకున్నారు. తీవ్రంగా నష్టం పోయామని బాధిత రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అండగా ఉంటామని, పంట నష్టపరిహారం అందిస్తామని సీఎం రైతులకు భరోసా కల్పించారు. ప్రత్యేకంగా మీకు జరిగిన నష్టాలను చూడడానికే ఇక్కడికి వచ్చానన్నారు. భారీ వరదలతో చాలామంది రైతుల పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయన్నారు. ఇసుక మెటలు తొలగించేందుకు ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. తిరిగి రైతులు వ్యవసాయం చేసుకునేలా ఆ భూములను యథాస్థితికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. వరదల్లో నీటమునిగిన పంటల బాధిత రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.

కొడంగల్‌తో సమానంగా అభివృద్ధి చేస్తా..

గతంలో చెప్పాను ఇప్పుడు చెబుతున్న కొడంగల్‌కు నేను ఎంత సాయం చేస్తున్నానో కామారెడ్డికి కూడా అంతే సాయం చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. వరదల వల్ల కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీఆర్‌కాలనీ, హౌజింగ్‌బోర్డు కాలనీలు నీటమునిగాయి. ఆ కాలనీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ తదితరులు చాలావరకు వరదలతో సమస్య తలెత్తగానే క్షేత్రస్థాయిలోకి వచ్చి సేవలు అందించారని తెలిపారు. 15 రోజుల్లో ఉమ్మడి జిల్లాల వారీగా వరద నష్టంపై హైదరాబాద్‌లోనే

మిగతా 6వ పేజీలో...



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేస్తున్న ముఖ్యమంత్రి



కామారెడ్డి పట్టణంలోని వరదకు కారణమైన పెద్దవాగును పరిశీలిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

'ఓనం'మోనమః

- తిరుమల నర్సింగ్ కళాశాలలో ఘనంగా వేడుకలు
- హాజరైన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి 6

అధ్వానంగా రాచూర్ రోడ్డు ప్రమాదకరంగా మూలమలుపులు 5

పరిహారం చెల్లించాలి

- భారీ వర్షాల వల్ల నష్టపోయిన బాధితులకు పరిహారం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా నేతల వినతి 5



రాగిజావా లేనట్లేనా..?

- గత ఏడాది వరకు కొనసాగిన పంపిణీ
- ప్రస్తుతం ఊసే లేదంటున్న విద్యార్థులు
- పోషకాహారానికి దూరమవుతున్న చిన్నారులు

కోటగిరి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం విద్యార్థుల హాజరు శాతం పెంపునకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో బడుల్లో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తోంది. పీఎం పోషణ్ అభియాన్ కింద 2023-24లో ఉదయం వేళ రాగి జావా అందించే ఏర్పాట్లు చేశారు. పలు రకాల పోషకాలు ఉండడంతో పిల్లలకు ఆరోగ్యపరంగా ఎంతో మేలు జరిగింది. గత ఏడాది పాఠశాలలు ముగిసే వరకు సజావుగానే విద్యార్థులకు రాగిజావా అందజేశారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు పంపిణీ జాడ లేకపోవడంతో విద్యార్థులు అర్ధకలితో చదువుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

ఇబ్బందుల మధ్య..

జిల్లాలోని 33 మండలాల్లో 1162 పాఠశాలు ఉన్నాయి. జిల్లాలో రిజిష్టర్ అయిన విద్యార్థుల సంఖ్య 96,820 మంది ఉన్నారు. రోజు వారిగా విద్యార్థులకు మెనూ అమలు చేస్తూ భోజనాన్ని వండి పెడుతున్నారు. మూడు రోజుల పాటు కోడిగుడ్డు ను ఇస్తున్నారు. ఉదయం వేళ మరో మూడు రోజులు రాగిజావా అందించాలని నిర్ణయించి గత విద్యా సంవత్సరం వరకు ఇచ్చారు. అయితే బడులు తెరుచుకుని మూడు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు రాగి జావా ఊసే లేకుండా పోయింది. దీంతో విద్యార్థులు పోషకాహారానికి దూరమవుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం..

: లోల శంకర్, ఎంఈవో, పోతంగల్



రాగిజావా పంపిణీకి సంబంధించి వివరాలను ఉన్నతాధికారులకు నివేదించాం. గత విద్యా సంవత్సరం ముగిసే వరకు రాగిజావా పంపిణీ చేశాం. ప్రస్తుతం రాగిజావాపై స్వచ్ఛంద సంస్థ, ప్రభుత్వం స్పందిస్తే విద్యార్థులకు మేలు జరగనుంది.

స్పందిస్తేనే ప్రయోజనం..

ఒక్కో విద్యార్థికి పది గ్రాముల చొప్పున రాగిపిండి, బెల్లం కేటాయించే వారు. దానిని వేడి నీళ్లలో కలిపి 150 నుంచి 200 మిల్లీ లీటర్ల చొప్పున ఒక్కో విద్యార్థికి అందించే వారు. అందులో ఉండే పోషకాలతో పిల్లల ఎదుగుదలతో పాటు ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందిస్తే విద్యార్థులకు ప్రయోజనం జరుగుతుందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.



మాట్లాడుతున్న ఉదయ్‌భాస్కర్‌రావు

ప్రజలకు చట్టాలపై అవగాహన అవసరం

- జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి ఉదయ్‌భాస్కర్‌రావు

ఆర్మూర్, సెప్టెంబరు, 4(ఆంధ్రజ్యోతి): ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి ఉదయ్‌భాస్కర్‌రావు అన్నారు. గురువారం ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు పరిష్కారం చేసుకోదగినవి ఏవైనా ఉంటే వాటిని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీటికి తగిన పరిష్కారం అందించే విధంగా సహాయం లభిస్తుందన్నారు. అదే విధంగా గ్రామాలల్లో వీడీసీ కమిటీద్వారా తలెత్తే సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గణేష్ శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు

- 1300 మంది సిబ్బందితో భారీ ఏర్పాట్లు
- డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ
- పోలీసు కమిషనర్ సాయి చైతన్య
- ఏర్పాట్లను పరిశీలించిన నగర మునిసిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ 6



బల్దియాకు.. అవినీతి చెదలు

నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో విచ్చల విడిగా దోపిడీ

- డబ్బుల కోసం పీల్చుకుతింటున్న ఉద్యోగులు, అధికారులు
- ఏసీబీ దాడులు జరుగుతున్నా తీరుమారని సిబ్బంది
- సక్రమంగా పనిచేయకపోతే సస్పెండ్ చేస్తానని మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక

నిజామాబాద్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం అంటేనే సామాన్య ప్రజలు బయపడే పరిస్థితి నెలకొంది. ఏ చిన్న పని కావాలన్నా డబ్బులు ఇవ్వాల్సి ఉండటంతో సామాన్యులు ఆ కార్యాలయానికి వెళ్లాలంటే జంకుతున్నారు. అవినీతి నిరోధక శాఖ దాడులు జరుగుతున్నా.. అధికారులు, సిబ్బందిలో మాత్రం మార్పు రావడం లేదు. గత ఏడాది ఆగస్టులో నిజామాబాద్ కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్‌గా పనిచేసిన నరేందర్ ఇంట్లో ఏసీబీ దాడులు జరుగగా పెద్ద మొత్తంలో డబ్బులు దొరికి సస్పెండ్ చేయగా రెవెన్యూ విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసిన మళ్లీ వసూళ్ల తంతు కొనసాగుతూనే ఉంది. మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ విభాగం అతి కీలకమైనది అయినప్పటికీ ఆ విభాగం మొత్తం వసూళ్లకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. రెవెన్యూ విభాగంలో ఆదాయం ఎక్కువగా ఉండటంతో

మిగతా 8వ పేజీలో...

కమిషనర్‌నే బదిలీ చేయించే కుట్ర..

ప్రస్తుతం నగర పాలక సంస్థ కమిషనర్‌గా పనిచేస్తున్న దిలీప్‌కుమార్ విధుల పట్ల నిజాయితీగా ఉంటూ నగర పాలక సంస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తుంటే ఇటీవల ఆయనను బదిలీ చేయించేందుకు కొంత మంది నగర పాలక సంస్థ అధికారులు కుట్ర పన్నినట్లు సమాచారం. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీలో వెయిటింగ్‌లో ఉన్న ఓ అధికారిని ఇక్కడికి బదిలీ చేయించగా జిల్లాకు చెందిన అధికార పార్టీ నేతలు ఆ బదిలీని ఆపడంతో కార్పొరేషన్‌లో కొంతమంది అధికారుల కుట్రకు బ్రేక్ పడింది. మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆదాయ వనరులైన రెవెన్యూ విభాగాన్ని ఎలాగైనా చేజిక్కించుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్న ఓ అధికారి ఇతర అధికారులతో కలిసి కమిషనర్ బదిలీకి ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. కాగా, రెవెన్యూ విభాగానికి ఇన్‌చార్జిగా ఉన్న ఓ అధికారి గతంలో నగర పాలక సంస్థలో పనిచేసిన అనుభవంతో విచ్చలవిడిగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలోనూ ఇక్కడ పనిచేసిన సమయంలో ఏసీబీకి పట్టుబడ్డ నరేందర్‌తో అనేక అక్రమాలకు పాల్పడిన చరిత్ర కలిగిన సదరు అధికారి మళ్లీ నగర పాలక సంస్థలో పాత వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు తెలుస్తోంది.



బీజేపీలో అప్పుడే టికెట్ల లొల్లి

- నేతల చుట్టూ ఆశావహుల ప్రదక్షిణలు
- కోర్ కమిటీదే తుది నిర్ణయం అంటున్న అధిష్ఠానం

నిజామాబాద్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీలో అప్పుడే టికెట్ల లొల్లి మొద లైంది. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం బీజేపీలో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య పెరిగింది. జిల్లాలో రోజురోజుకూ బలంగా మారుతున్న బీజేపీకి మండల స్థాయిలో గతంలో ఎన్నడు లేని విధంగా అభ్యర్థుల మధ్య పోటీ విపరీతంగా పెరుగుతోంది. ఎవరికి వారే టికెట్ల కోసం నేతల చుట్టూ తిరుగుతున్నారు.

మిగతా 6వ పేజీలో...

నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

● అడిషనల్ కలెక్టర్ అంకిత్

బోధన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన వేడుకలను మండప నిర్వాహకులు ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని గణేష్‌నిమజ్జన రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్, గణేష్‌బావి వద్దకు, జూనియర్ కాలేజ్ గణేష్ బావి, పసుపు వాగు నిమజ్జన ప్రదేశాలను ఆయన పరిశీలించారు. గణేష్ నిమజ్జన ప్రదేశాల వద్ద ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. అనంతరం బోధన్ మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగానికి చెందిన వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్‌మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డీఈ యోగేష్, ఏఈ శ్రీనివాస్, మాజీకౌన్సిలర్‌లు శరత్ రెడ్డి, ధూప్‌సింగ్, సిబ్బంది తదితరులున్నారు.

భీమ్‌గల్ : తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న వినాయకుడు గురువారం నిమజ్జనానికి సిద్ధం చేశారు. పట్టణ కేంద్రంలోని నందిగల్లిలో నందీశ్వర యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 23 ఫీట్ల ఆరీ వినాయకుని వద్ద చివరి రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయా గణేష్ మండపాల వద్ద లడ్డు వేలాన్ని నిర్వహించారు. రాగుల కుంట వద్ద నిమజ్జన ప్రదేశంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, కమీషనర్ గోపు గంగాధర్, ఎస్సై సందీప్, డాక్టర్ అజయ్ పవర్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. గురువారం సాయంత్రం వేళలో నిమజ్జనానికి తరలించిన గణనాథులను నృత్యాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపుగా శుక్రవారం ఉదయం వరకు నిమజ్జనం చేయనున్నట్లు మండపాల నిర్వహకులు తెలిపారు. ఎలాంటి అల్లర్లు జరగకుండా ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



గణేష్ నిమజ్జన ప్రదేశాలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

దర్శించుకున్న కమిషనర్

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని పలు గణేష్ మండపాల వద్ద మున్సిపల్ కమిషనర్ రాజు గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని హుస్నాబాద్ కాలనీలో భజరంగ్ యూత్, గోల్‌బంగ్లా వద్ద ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథులను దర్శించుకున్నారు. కార్యక్రమంలో మాజీకౌన్సిలర్ సదాక్ వినోద్, పండిత్ ప్రేమ్, బారడ్ రమేష్, మున్సిపల్ అధికారులు శేఖర్, దత్తారెడ్డి, వెన్నమోహన్, యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



భజరంగ్ యూత్ వద్ద గణనాథుడిని దర్శించుకున్న మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని పలు కాలనీలో గణనాథుల వద్ద గణేష్ మండపాల నిర్వహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ రోజు భక్తులకు యూత్ క్లబ్ సభ్యులు అన్నప్రసాదాలు అందజేస్తున్నారు.

ఏర్గట : మండల కేంద్రంలోని గాంధీనగర్ సార్వజనిక గణేష్ మండలి ఆధ్వర్యంలో గురువారం భజనలతో వినాయకుని శోభాయాత్రను నిర్వహించారు. గాంధీనగర్ నుంచి చెరువు వరకు భక్తి పాటలతో గణేష్ మండలి నిర్వాహకులు మహిళలతో భజన చేస్తూ వినాయకుని శోభాయాత్ర నిర్వహించగా వారితో పాటు ఎస్సై పడాల రాజేశ్వర్ పాల్గొని మాట్లాడారు.

సాలూర : మండలంలోని హున్స గ్రామంలో బసవేశ్వర గణేష్ మండలి వద్ద బోధన్ ఆర్య సమాజ్ సామూహిక యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక యజ్ఞ హోమ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండలి నిర్వాహకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



దండిగుట్టలో లడ్డును కైవసం చేసుకున్న హరిలాల్ నాయక్ కుటుంబసభ్యులు

నవీపేట : మండలంలోని యంచ గోదావరి వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను అధికారులు చేపట్టారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు గణేష్ నిమజ్జనానికి సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. మండలంలోని పలు గ్రామాలలో గురువారం రాత్రి గణేష్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.

రెంజల్ : లంబోదరుడి లడ్డుకు గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు వేలంపాట నిర్వహించారు. గణేశునికి చివరి రోజు కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లడ్డుకు వేలంపాట నిర్వహించగా భక్తులు లడ్డును దక్కించుకునేందుకు పోటీపడ్డారు. మండలంలోని నీలా, పేపర్‌మిల్, దండిగుట్ట గ్రామాల్లో గణేష్ మండపాల వద్ద నిర్వహించిన వేలంపాటలో 20,400 నుంచి 45వేలకు వేలంలో పాల్గొని లడ్డును దక్కించుకున్నారు.

ఘనంగా శోభాయాత్ర

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు, 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం గణేష్ వినాయకుల నిమజ్జనోత్సవం గణేష్ మండపాల సభ్యులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మునిపల్లి, కలిగోట్, లక్ష్మాపూర్ తదితర గ్రామాలలో వినాయకుల నిమజ్జనోత్సవ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎండి మాలిక్ రహ్మాన్ గ్రామాలలో పర్యవేక్షిస్తు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని బషీరాబాద్ గ్రామంలోని గాంధీవాడ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి నవరాత్రి పూజలు నిర్వహించారు. గురువారం భక్తిశ్రద్ధలు సంప్రదాయ పద్ధతిలో భజనపాటలు ఆలకిస్తు కోలాటాల మధ్య గ్రామ సమీపంలోని కాడిచెరువులలో నిమజ్జనం చేశారు.

మోర్తాడ్ : మండలంలోని పలు గ్రామాలలో గురువారం గణేష్ నిమజ్జన కార్యక్రమాలు అత్యంత సంతోషంగా భక్తి ప్రవృత్తులతో కొనసాగించారు. మోర్తాడ్‌లో మధ్యాహ్నం నుంచి గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లాయి. గణేష్ మండళ్ల నిర్వాహకులు మధ్యాహ్నం నుంచి గ్రామ శివారులోని ముసలమ్మ చెరువులోకి భారీ ఊరేగింపులతో తరలివెళ్లాయి.

ముప్కాల్ : 9 రోజులు పూజలందుకున్న గణనాథులను ఘనంగా నిమజ్జనం చేశారు. ముప్కాల్, బాల్కొండ మండలాలతో పాటు ఆయా గ్రామాలలో ప్రతిష్ఠించిన గణనాథులను అలంకరించిన వాహనాలలో మహిళలు మంగళహారతులతో మహిళలు నృత్యాలు చేస్తు ప్రధాన వీధుల గుండా ఊరేగిపుంగా తీసుకువెళ్లి చెరువులలో నిమజ్జనం చేశారు.



బషీరాబాద్‌లో వినాయకుడి ఊరేగింపు

రెంజల్ : తల్లి గంగమ్మ చెంతకు భక్తులు భక్తిశ్రద్ధలతో తరలించారు. గురువారం 9వ రోజు కావడంతో ప్రత్యేకంగా గణనాథులను అలంకరించి గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా డప్పు, వాయిద్యాలు, భజనాలతో ఊరేగింపు నిర్వహించారు.

సాలూర : సాలూర మండలంలోని వివిధ గ్రామాలలో భక్తులు ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలను ప్రారంభించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగింది.



మోర్తాడ్‌లో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణేశుడు



గంగమ్మ చెంతకు తరలిస్తున్న గణనాథుడు

క్రైం సమాచారం

హున్మాపూర్‌లో విషాదచాయలు

బోధన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వర్ని మండలం హున్మాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే భార్యభర్తలు ఉల్లి బులిరాజు(55), ఉల్లి సునీత(41) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. వీరికి ఒక కుమారుడు రోషణ్ హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నాడు. తల్లిదండ్రులు ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఇక తనకు దిక్కెవరు అంటూ ఏడవడంతో కుటుంబ సభ్యుల రోదనలు అందరిని కంటతడి పెట్టించాయి. దైవ దర్శనానికి వెళ్లి వస్తూ రాష్ట్ర సరిహద్దు నాందేడ్ జిల్లా బోకర్ తాలూకా పరిధిలోని నాందా గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హున్మాపూర్ గ్రామానికి చెందిన దంపతులు ఉల్లి బులిరాజు, ఉల్లి సునీత మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదలు అలుముకున్నాయి. మహరాష్ట్రలోని మహోర్ దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్థులు తెలిపారు. భార్యభర్తలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. మరో ఇద్దరు గ్రామస్థులు రోడ్డు ప్రమాదంలో గాయాలు అవ్వడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

రెండు డీజేల సీజ్, నిర్వాహకులపై కేసు

భిక్కనూరు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని రెండుగ్రామాల్లో నిబంధనలను ఉల్లంఘించి డీజేలను పెట్టిన నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటుగా డీజేలను, వాహనాలను సీజ్ చేశామని ఎస్సై ఆంజనేయులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని అయ్యవారిపల్లిలో, బాగిర్తిపల్లిలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలో భాగంగా ఫుల్‌డీజే పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురిచేయగా 100కు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రెండుగ్రామాల్లో ఏర్పాటు చేసిన డీజేలను, డీజేలకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేయడంతో పాటుగా డీజే ఆపరేటర్లను బైండోవర్ చేశామన్నారు. ఆయాగ్రామాల గణేష్ మండప నిర్వాహకులపై కేసు నమోదు చేశామన్నారు.

నాలుగు డీజేలు సీజ్

ఆర్మూర్ టౌన్ : పట్టణంలోని అధిక లౌడ్ స్పీకర్లు పెట్టి గణేష్ నిమజ్జనాన్ని నిర్వహిస్తున్న నాలుగు డీజేలను స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. గణేష్ నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు గణేష్ నిమజ్జనాలను పట్టణంలో నిర్వహిస్తుండగా డీజేలు పెట్టిన డీజే యజమానులైన ప్రణయ్, శివకృష్ణ, శౌకత్, శివకుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

కొడుకు మృతుని తట్టుకోలేక తండ్రి ఆత్మహత్య

బీర్కూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన యామ సాయిలు (45) అనే వ్యక్తి గురువారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. బీర్కూర్‌కు చెందిన యామ సాయిలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. సాయిలుకు తల్లి, భార్య, కుమార్తె, కుమారుడున్నారు. ఎనిమిది నెలల క్రితం తన కుమారుడు హరిష్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి సాయిలు తీవ్ర మానసిక ఒత్తిడిలోకి వెళ్ళిపోయాడు. తన కొడుకు మృతి పట్ల తీవ్రంగా బాధపడుతూ ఉండేవాడు. కొడుకు మృతిని జీర్ణించుకోలేక మద్యానికి బానిస అయ్యాడు. ఇదిలా ఉండగా గురువారం భార్య, కుమార్తెలు వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. అనంతరం ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటి తలుపులు పెట్టి ఉండడంతో భార్య కుమార్తెలు ఇంటి తలుపులు తట్టారు. ఎంతకు తలుపులు తెరవకపోవడంతో చుట్టుపక్కల వారిని పిలిచారు. తలుపులు బద్దలు కొట్టి లోపల చూడగా సాయిలు ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కొడుకు మృతిని జీర్ణించుకోలేక తన భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడని మృతుడి భార్య లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో ఏడుగురికి జైలు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపిన ఏడుగురికి సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ తెలిపారు. 9 మందికి జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన 16 మందిని గురువారం మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా ఏడుగురికి రెండు రోజుల జైలు శిక్షణ 9 మందికి 12వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

పురుగులు పట్టిన ఐస్‌క్రీం విక్రయం

నవీపేట,సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో దర్యాపూర్ తండాలో గురువారం పురుగులు పట్టిన ఐస్‌క్రీంను విక్రయించారు. ట్రాలీ వాహనంలో వచ్చిన ఐస్‌క్రీం విక్రయదారుడు దర్యాపూర్ తండా వద్ద ఆగగా పలువురు పిల్లలు ఐస్‌క్రీం కొనుక్కొని తిన్నారు. పిల్లలు వాంతులు చేసుకున్నారు. దీంతో ఆగ్రహం చెందిన స్థానికులు ఐస్‌క్రీం విక్రయదారుడిపై పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయంపై ఎస్‌ఐ తిరుపతిని వివరణ కోరగా దర్యాపూర్ తండాలో ఐస్‌క్రీం విక్రయించగా అందులో పురుగులు కనిపించాయని స్థానికులు ఈ విషయాన్ని తమ దృష్టికి తేగా విచారణ జరుపుతున్నామని అన్నారు. ఐస్‌క్రీం తిన్న పిల్లలకు ఎటువంటి ప్రమాదం కాకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 4: (ఆంధ్రజ్యోతి) : మండలంలోని హసాకొత్తూర్ ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణశ్రీ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విడిసి అధ్యక్షుడు సతీష్, సభ్యులు కిషన్ గౌడ్, వినోద్ రేషమైన మురళి, ప్రధానోపాధ్యాయులు,వేణు, సంతోష్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని కోనాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు ఉపాధ్యాయులుగా జూనియర్ విద్యార్థులకు విద్యాబోధన చేశారు.

ముప్కాల్ : బాల్కొండ మండల కేంద్రంలోని మదర్‌తెరిస్సా, వెంకటేశ్వర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామలక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఆర్మూర్ : ఆర్మూర్ మండలం చేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు చేతనకుమారి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటిని సాధనకు కృషి చేసి ఉన్నత స్థానంలో నిల్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగెం అశోక్, గంగాధర్, రవి, చంద్రకళ, విక్రం, వనజ, మనిష్, లింబాద్రి పాల్గొన్నారు. అదే విధంగా పెర్కిట్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు నాయకులు లక్ష్మణ్, గంగాధర్, నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి మాట్లాడుతూ గురువులను ఎవరైతే గౌరవిస్తారో, గురువుల మాటలు తూచా తప్పకుండా వింటారో వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునీరుద్దీన్, ప్రవీణ్ శర్మ, గంగమోహన్, ట్వింకిల్, గంగాధర్, జ్యోతి, కోమలి, విద్యార్థులు పాల్గొన్నారు.

నవీపేట : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా పాఠశాలకు సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలలో విద్యనభ్యసించిన పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చేపూర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



నవీపేట బాలుర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

ఏర్గట్ల, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ దేవ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో కొత్త రేషన్ కార్డుల లబ్ధిధారులకు రేషన్ పంపిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే గుమ్మిర్యాల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు దేశబోయిన చిన్న సంజీవ్‌లు ప్రారంభి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు అన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొట్టాల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లరాంపూర్ గుమ్మిర్యాల్ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ముప్కాల్ : కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డుల లబ్ధిదారులకు నాగంపేటలో రేషన్ బియ్యాన్ని గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్‌రెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిపల్లి ముత్యంరెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మెండోర : కొత్త రేషన్ కార్డులతో పేదల జీవితాల్లో నూతన ఆశలు ప్రజా ప్రభుత్వం నింపిందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నోముల రాజారెడ్డి, సుమో రాజేశ్వర్ అన్నారు. గురువారం మెండోర, వెల్గటూర్ గ్రామాల్లో నూతన రేషన్ కార్డులు అందుకున్న లబ్దిదారులతో లిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాజేంధర్, సాయి, భూమేశ్వర్; మోతె గంగారెడ్డి, బాడల సాయిరెడ్డి, గుర్రం గంగారెడ్డి, బాడల సాయిరెడ్డి, పల్లె రాములు, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ : మండలంలోని పడిగెలలో ఇటీవల కొత్త రేషన్ కార్డు వచ్చిన లబ్ధిదారులకు గురువారం కాంగ్రెస్ నాయకులు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో పది సంవత్సరాలుగా కొత్త రేషణ్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల అర్హులైన పేదకుటుంబాలు రేషన్ బియ్యానికి దూరం అయ్యారన్నారు. పేద కుటుంబాల పరిస్థితిని అర్థం చేసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి అర్హులైన పేదవారందరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారన్నారు. కొత్తగా రేషన్ బియ్యం అందుకున్న లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టాల చిన్నారెడ్డి, జాన్, నల్లా రాజు, బొంబాయి గంగాధర్, నరేందర్, వెంకటరమణ, రంజిత్, మల్లారెడ్డి, రవి, సాగర్, అశోక్, వేణు, ప్రవీణ్, ప్రసాద్, రాకేష్, శేఖర్ తదితరులున్నారు.

టీఎల్‌ఎం మేళాతో ఆవిష్కరణ

కోటగిరి,సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు టీచింగ్ లెర్నింగ్ మెటిరియల్ నూతన ఉత్సవాన్ని నింపుతాయని పీఆర్‌టీయూ నాయకులు పొద్దుటూరి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం మండల స్థాయి టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు టీఎల్‌ఎం మేళాలో సైన్స్, గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులలో తయారు చేసిన నమూనాలు, చార్టులు, పజిల్స్ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ నాయకులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బట్టి పట్టే విధానానికి స్వస్తి చెప్పి పాఠ్యంశాలను సులువుగా అర్థం చేసుకునేందుకు ఈ ఉపకరణాలు ఎంతగానో ఉపయోడపడతాయని ఆయన పేర్కొన్నారు. వినూత్న బోధన పద్దతులతో విద్యార్థులను ఆకట్టుకోవడం అభినందనీయమన్నారు. ఉత్తమంగా ప్రదర్శన చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లోల శంకర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బర్ల సాయిలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, పీఆర్‌టీయూ నాయకులు కిషన్, ఉదయ్ చందర్, నర్సింలు, రాజేష్, గంగారాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు 200 రోజుల పని కల్పించాలి

నవీపేట,సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200రోజుల పని దినాలు కల్పించాలని ఏఐకేఎస్ నాయకులు కోరారు. గురువారం తహసీల్దార్ వెంకట రమణకు వినతిపత్రం అందజేశారు. ఉపాధి కూలీలకు రోజుకు 600రూపాయల చొప్పున కూలీ చెల్లించాలని, రైతులకు సరిపడ యూరియా అందే విధంగా చూడాలని వారు తమ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్, సంజీవ్, రాజశేఖర్ తదితరులున్నారు.

నిత్యవసర సరుకుల పంపిణీ

బోధన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హంగర్గ గ్రామం అతలకుతలమైంది. ఇటీవల సందర్శించిన ఎమ్మెల్యే గ్రామస్థులకు నిత్యవసర సరుకులు అందజేయాలని ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు హంగర్గ గ్రామ్యాస్థులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ముంపు బాధితులకు నిత్యవసర వస్తువులతో పాటు బియ్యం, పప్పులు, గోధుమ పిండి, రవ్వ, మిర్చిపొడి, మంచినూనె ప్యాకెట్లు తదితర న్యిత్యవసర సరుకులను అందజేశారు. బాధిత గ్రామాల ప్రజలకు, పేద ప్రజలకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిత్యం అండగా ఉంటారని ఈ సందర్భంగా టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, నాగేశ్వర్ రావు, మందర్నా రవి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణా శిబిరానికి తరలిన సభ్యులు

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 4: (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వం మహిళా సంఘాల ఆదాయవృద్ధి పథకంలో భాగంగా పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కట్టింగ్, స్టిచింగ్ శిక్షణ పూర్తిచేసుకుని మరింత ప్రావిణ్యం పొందే నిమిత్తం నాబార్డ్ సౌజన్యంతో హస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన పూర్తిస్థాయిశిక్షణ శిబిరానికి కమ్మర్‌పల్లి మండల మహిళ సంఘ సభ్యులు గురువారం తరలివెల్లారు. వీరితో పాటు ఐకేపి సిసిలు సుంకరి నవీన్ కుమార్ , గందమల్ల బాగ్యవతి, అడెల్లి రవి, లకావత్ పీర్యానాయక్, అకౌంటెంట్ మేకల ధనలక్ష్మీ, విఏవోలు గణేష్ తదితరులు శిబిరానికి తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

దూర విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

భీమ్‌గల్ , సెప్టెంబరు, 4(ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య యందు 2025-26 సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కోఆర్డినేటర్ బత్తుల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 12వ తేదీ లోపు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా డిగ్రీ (బి.ఏ, బి. కామ్, బి.యస్సి) ల యందు ప్రవేశం పొంది అవకాశం కలదని కనుక ఇంటర్ పూర్తి చేసి ఆసక్తి ఉన్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాలలో లేదా క్రింద నెంబర్లను 9848581970, 7382929801 సంప్రదించాలని తెలిపారు.

పత్తి దిగుమతిపై పన్నును ఉపసంహరించుకోవాలి

మోర్తాడ్ , సెప్టెంబరు, 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతిపై 11శాతం పన్నును రద్దు చేసిందని కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి రద్దును ఉపసంహరించుకోవాలని మాస్‌లైన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆగస్టులో ప్రధాని రైతు పత్తి కార్మికుల, పత్తి పెంపకం దారుల హక్కులను కాపాడుతానని చెప్పి 11శాతం ఉన్న పత్తి దిగుమతిపై సుంకం రద్దు చేసి రైతు వ్యతిరేక స్వభావాన్ని ప్రదర్శించారని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల, మోర్తాడ్ మండలాల కార్యదర్శి జి. కిషన్, దశరత్, దయాల్‌సింగ్, మల్లయ్య, సత్తెక్క, నాగమణి పాల్గొన్నారు.

'త్వరితగతిన పనులు ప్రారంభించాలి'

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 4: (ఆంధ్రజ్యోతి) మండలంలోని కోనాసమందర్ గ్రామ లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు గురువారం కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ పాలెపు నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుంకెట రవి, స్థానిక కాంగ్రెస నాయకులతో కలిసి ఐదు ఇండ్లకు భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపక్షపాతి అని పేద అభివృద్దే ధ్యేంగా పనిచేస్తున్నదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదాలరు త్వరితగతన పనులు ప్రారంభించి విడతలవారిగా ప్రభుత్వం అందించే ఐదులక్షల బిల్లులు పొందాలని సూచించారు. కార్యక్రమంలోమాజీ ఎంపీపీ గుడిసె అంజమ్మ, లబ్దిదారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

సాలూర,సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): సాలూర మంజీర పరివాహక ప్రాంతాలలో ముంపుకు గురైన పంటలను గురువారం గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారిణి అపర్ణ రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. వరి పంట వరద నీటిలో మునిగి ఉండడం వలన 10శాతం వరకు దిగుబడులు తగ్గే అవకాశాలు ఉంటాయని ఆమె వెల్లడించారు. పంట పూర్తిస్థాయిలో దిగుబడి తగ్గకుండా ఉండడానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మంజీర ఒడ్డుకు అనుకుని ఉన్న పంట పొలాల్లో వరద నీరు ఉండడం వలన భారీగా దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. రైతులు వారి గుర్తింపు కార్డులు, పట్టాపాస్ బుక్‌లను రైతు వేదికలో సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు అల్లె రమేష్, కేజీ గంగారాం, మొగులయ్య, దాసరి శంకర్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

సాలూర,సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సాలూర మండల కేంద్రంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందర్నా రవి, సాలూర సోసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, సీనియర్ నాయకులు అల్లె రమేష్, ఏఎంసీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి, కేజీ గంగారాం, రాజేశ్వర్, భూమన్న, నరసింహ రెడ్డి, శంకర్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘ భవనానికి 2 లక్షల మంజూరు

ఏర్గట్ల, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బర్మచిన్న ముదిరాజ్ సంఘానికి ఎస్‌డీఎఫ్ ద్వారా 2 లక్షల నిధులు మంజూరీ కాగా గురువారం సంఘం అధ్యక్షుడు నిమ్మ గంగయ్య, కాంగ్రెస్ నాయకులు పనులు ప్రారంభించారు. నిధుల మంజూరీకి కృషి చేసిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, బద్ధం లింగారెడ్డి, పన్నాల నర్సారెడ్డి, ముప్కు మోహన్, పన్నాల నర్సారెడ్డి, ఓర్సు రాములు, రాజారం సహదేవ్, దండెబోయిన సాయి కుమార్ పాల్గొన్నారు.

మినిట్ టు మినిట్

▸ 12.50 నిమిషాలకు తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ శివారులోని హెలిప్యాడ్ వద్ద హెలిక్యాప్టర్ ల్యాండ్ అయింది. హెలిక్యాప్టర్‌లో హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి,సీతక్క, పీసీసీచీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు మదన్‌మోహన్‌రావులు ఉన్నారు. వీరికి కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ స్వాగతం పలికారు.

▸ 1.04 నిమిషాలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా బస్సులో లింగంపేట కుర్దు బ్రిడ్జికి ప్రయాణమయ్యారు.బస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎమ్మెల్యేలు మదన్‌మోహన్‌రావు, లక్ష్మీకాంతారావు, మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్‌అలీలు ఉన్నారు.

▸ 1.20కి కుర్దు బ్రిడ్జి వద్దకు సీఎం రేవంత్‌రెడ్డి చేరుకుని దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం స్థానికంగా అధికారులు ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను వీక్షించారు.

▸ 1.27కు బ్రిడ్జి వద్ద నుంచి బురిగిద్ద గ్రామం దెబ్బతిన్న పంటల ప్రాంతానికి సీఎం బయలుదేరి వెళ్లారు.అక్కడ నలుగురు మహిళ రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి జరిగిన నష్టంపై అడిగి తెలుసుకున్నారు. సుమారు అరగంట పాటు సీఎం రేవంత్‌రెడ్డి అక్కడే ఉండి రైతులతో ముచ్చటించారు.

▸ 2గంటలకు రోడ్డు మార్గం గుండా తాడ్వాయి మీదుగా కామారెడ్డి పట్టణానికి చేరుకున్నారు.

▸ మధ్యాహ్నం 2.29 నిమిషాలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత ఎన్‌హెచ్-7రోడ్డులో వరదకు కారణమైన పెద్దవాగును సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు.

▸ 2.31కి జీఆర్ కాలనీలోకి వచ్చి వరద బాధిత కుటుంబాలను పరామర్శించారు. 8 నిమిషాల 53 సెకన్ల పాటు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

▸ 3.03 నిమిషాలకు అక్కడి నుంచి 44 జాతీయ రహదారి గుండా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు.

▸ 3.15 నిమిషాలకు కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన లంచ్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి భోజనం చేశారు

▸ 4 గంటలకు కలెక్టరేట్ సమావేశహాల్‌లో వరద నష్టంపై సంబంధిత శాఖాధికారులతో సమీక్షించారు. సుమారు గంటపాటు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

▸ 5.15 నిమిషాలకు సమీక్ష సమావేశం ముగిసి సీఎం రేవంత్‌రెడ్డి బయటకు వచ్చారు. కలెక్టరేట్ ఆవరణలో రెండు నిమిషాల పాటు విలేకరులతో మాట్లాడారు

▸ 5.18 నిమిషాలకు సీఎం కాన్వాయ్‌లో ఎక్కి పోలీసు కార్యాలయం వద్ద ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.

▸ 5.40 నిమిషాలకు హెలిప్యాడ్ టెకాఫ్ అయి హైదరాబాద్‌కు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, పీసీసీచీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌లు బయలుదేరి వెళ్లారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి


లింగంపేటలో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌లోని ఫొటోలను పరిశీలిస్తున్న సీఎం


జీఆర్ కాలనీలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి


హెలిక్యాప్టర్‌లో ఎర్రపహాడ్‌కు చేరుకుంటున్న సీఎం

సీఎం పర్యటన కొనసాగిందిలా

▸ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక హెలిప్యాడ్‌లో హైదరాబాద్ నుంచి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,సీతక్క, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావులు కామారెడ్డిలో మొదట వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు.

▸ తాడ్వాయి మండలం మోతె శివారులో హెలిప్యాడ్ దిగిన సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక బస్సులో లింగంపేట కుర్దు బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. దారి పొడవున రేవంత్‌రెడ్డిని చూ సేందుకు స్థానిక ప్రజలు ఆసక్తి చూస్తు చేతులు ఊ పడంతో ప్రతీ నమస్కారం గా సీఎం అభివాదం తెలిపారు.కుర్దు బ్రిడ్జి వద్ద సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలిస్తున్నప్పుడుప్రజలు స్థానికంగా ఉన్న చెట్లు ,భవనాలపై ఎక్కి ఆసక్తిగా వీక్షించారు. సీఎం.. సీఎం అంటూ నినాదాలు చేశారు.

▸ కుర్దు బ్రిడ్జి వద్ద సీఎం పరిశీలించిన తర్వాత కాన్వాయ్ బస్సు యూ టర్న్ చేసేందుకు సుమారు 200 మీటర్ల వరకు వెళ్లి రావడంపై పోలీసుల ప్రణాళికలు నిర్లక్ష్యం కొట్టోచ్చినట్లు కనిపించింది. దీంతో కాన్వాయ్ వచ్చేదాక రేవంత్‌రెడ్డి బ్రిడ్జి వద్దనే ఉన్నారు...

▸ సీఎం పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ రాజేష్‌చంద్ర నేతృత్వంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలోని ఇద్దరు ఏఎస్పీలతో పాటు 5గురు డీఎస్పీలు, మూడు డివిజన్‌ల పరిధిలోని సీఐలు, ఎస్సైలు, ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుల్‌లువిధుల్లో పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లాలోని స్పెషల్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, ఐడీ పార్టీ, టాస్క్‌ఫోర్స్, ఇంటలిజెన్స్ లాంటి నిఘా విభాగాలు పాల్గొన్నారు. హైదరాబాద్‌నుంచి ప్రత్యేక ఫోర్స్‌ను రప్పించారు. సీఎం పర్యటించే ప్రాం తాల్లో ఎవరు చొచ్చుకుని రాకుండా ఉండేందుకు రూప్‌పార్టీని ఏర్పాటుచేశారు.

▸ సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టరేట్‌కు చేరుకొగానే సమీక్ష సమావేశం నిర్వహించే హాల్‌లోకి వెళ్లెందుకు పలువురు కాంగ్రెస్ నేతలు ప్రయత్నించారు. వారిని పో లీసులు నిలవరించలేక పోయారు. పలువురు నేతలకు పోలీసులకు వాగ్వాదం చోటుచేసుకుంది. అయితే పోలీసులు కొందరు ఉన్నతాధికారులను సైతం బయ టే నిలిపివేశారు. దీంతో ఆ అధికారులు సమీక్షలో సీఎంకు వివరించేందుకై లోపలికి వెళ్లెందుకు ఇబ్బందులు పడ్డారు. చివరకు పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్‌చేసి సదరు అధికారులు లోపలికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

▸ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్ట్‌లు చేశారు. హైదరాబాద్‌లో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్‌ను స్థానిక పోలీసులు గృహ నిర్బంధం చేశారు. అదేవిధంగా జిల్లాలోని భారతీయ కిసాన్ సంఘ్, బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌చేశారు.

▸జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వరదల వల్ల నష్టంపై సీఎం రేవంత్‌రెడ్డికి కండ్లకు కట్టెవిధంగా ఆయాపర్యటన ప్రాంతాల్లో అధికారులు ఫొటో ఎగ్జిభిషన్‌ను ఏర్పాటుచేశారు...సీఎం రేవంత్‌రెడ్డి రాకముందే పలువురు ప్రజాప్రతినిధులను, స్థానిక ప్రజలను వీక్షించి అమ్మ ఇంతానష్టం జరిగిందా అంటూ ఆశ్చర్యపోయారు...

▸ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించే ప్రాంతాల్లో పోలీసులు కాస్త అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. ఆ మార్గాల గుండా వాహనాల రాకపోకలను నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుమారు 2 గంటల పాటు ప్రజలు నిరీక్షించాల్సిన పరిస్థితి ఎదురైంది.

నవ్వులు పూయించిన ఎమ్మెల్యే ప్రసంగం

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీఆర్ కాలనీలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రసంగం అనంతరం ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు చెబుతూ ఎంపీ సురేష్ షెట్కార్ పేరును మరిచిపోయారు. దీంతో ఎంపీ నా పేరు మరిచి పోయావు అంటూ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డితో అనగానే సీఎం రేవంత్‌రెడ్డితో పాటు అక్కడున్న మంత్రులు సీతక్క, శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు పక్కున నవ్వారు. దీంతో ఎమ్మెల్యేవెంకటరమణారెడ్డి సారి ఎంపీ చూడలేదని చెప్పడంతో పాటు తాను పాతవారిని మరవను.. కొత్తవారిని మరువను...తాను మరిస్తే ప్రజలు నన్నెందుకు గెలిపిస్తారంటూ సీఎం, ఎంపీతో చమత్కరించారు.

కలెక్టరేట్ వద్ద విలేకరుల ఆందోళన

కలెక్టరేట్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిదులతో పాటు అధికారులతో వరద నష్టంపై సమీక్షిస్తున్న సమయంలో విలేకరులు కలెక్టరేట్ ఆవరణలో ఆందోళన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. సీఎం పర్యటన ప్రాంతాల్లో విలేకరులు కవరేజ్ చేసి కలెక్టరేట్‌కు వచ్చారు.. అక్కడ భోజన సౌకర్యం క ల్పించకపోవడంతో విలేకరులు ఇబ్బందులు ఎదుర్కోన్నారు. మీడియా పాయింట్ వద్ద ఎలాంటి కూర్చిలు ఏర్పాటు చేయకపోవడంతో రిపోర్టర్లంతా నేలపైనే కూర్చోవాల్సిన పరిసితి ఎదురైంది.చివరకు అదనపు కలెక్టర్ విక్టర్, డీఎస్పీలు శ్రీనివాస్, డీపీఆర్‌వు రవి వచ్చి విలేకరులకు నచ్చజెప్పారు. భోజన వసతిని కల్పించారు.

భిక్కనూరులో పలువురి ముందస్తు అరెస్ట్


భిక్కనూరులో టీజీవీపీ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

భిక్కనూరు/ గాంధారి/ తాడ్వాయి, లింగంపేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో భిక్కనూరు మండలకేంద్రానికి చెందిన టీజీవీపీ నాయకులు గంధం సంజయ్, సమీర్ ఖా న్, మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామానికి చెంది న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కొత్త నర్సింలును పోలీసులు గురువారం తెల్లవారుజామున ముందస్తు అరెస్ట్ చేసి పొలీసు స్టేషన్‌కు తరలించారు. గాంధారి మండలంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్ సత్యం, మాజీ ఉపసర్పంచ్ రమేష్, రెడ్డి రాజు, టౌన్ అధ్యక్షుడు తూర్పు సంతు, సాయిలు, ముస్తఫా, సురేష్, పరిటాల సాయిలు, సాకలి కృష్ణ, కొండె సాయిలు, తదితరులు ఉన్నారు. తాడ్వాయి బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం రేషన్ డీలర్లను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలివచ్చారు. అరెస్టు చేసిన వారిలో మండల వైస్ ఎంపీపీ ముదాం నర్సింలు, సొసైటీ ఛైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు వెలమ సంతోష్ రెడ్డి, గౌరవ రేషన్ డీలర్ల అధ్యక్షుడు గౌరిశెట్టి రాజు, ప్రధాన కార్యదర్శి సంతోష్ రావు, క్యాషియర్ గంగరాజు, రేషన్ డీలర్లు తదితరులను అరెస్టు చేశారు. లింగంపేట మండలంలోని బీఆర్ఎస్, టీడీపీ నాయకులను అరెస్ట్ చేసి ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ నాయకులు ముదాం సాయిలు, శ్రీకాంత్, నర్సింలులతో పాటు నాయకులు ఉన్నారు. టీడీపీకి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు బీంరావును అరెస్ట్ చేసారు.

ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే హౌస్ అరెస్ట్ అప్రజాస్వామికం

కామారెడ్డిటౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్‌ను హైదరాబాద్‌లో హౌస్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు భానుప్రసాద్ అన్నారు.

అక్రమ అరెస్ట్‌లు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే

సదాశివనగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను విన్నవించుకుందామంటే అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చే యడమే అవుతుందని మాజీ జడ్పీటీసీ కమిలి నర్సింలు అన్నారు. గురువారం జిల్లాలో సీఎం పర్యటన సందర్భంగా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సు రేందర్, తాడ్వాయి సింగిల్ విండో ఛైర్మన్ కపిల్‌రెడ్డిని అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గడీల భాస్కర్, నాగాగౌడ్, పరమేస్ గుప్తా, గైని రమేష్, సంగారావు, ఉమర్, అల్తాఫ్, మలోత్ రమేష్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటా

▸ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

▸ వర్షం వల్ల దెబ్బతిన్న రోడ్లు, పంటలు, వంతెనలు ఫొటో ఎగ్జిబీషన్‌ను పరిశీలన

▸ శాశ్వత వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం

లింగంపేట, సెప్టెంబర్ 4 (ఆంధ్రజ్యోతి) : భారి వర్షాల వల్ల పంటలు నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం లింగంపేట మండలంలో భారి వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను, కూలిపోయిన పాముల వాగు వంతెనను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బూ రుగిద్ద వద్ద పంటల నష్టపోయిన మహిళా రైతులతో ఆయన మాట్లాడారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇంత భారీ వర్షాలు 50 ఏళ్లలో ఎప్పుడు పడలేదని ఆయన తెలియజేశారు. పంట నష్టపోయిన రైతులు దిగాలు చెందల్సిన పని లేదని ప్రతీ రైతును ఆదుకుంటామని ఆయన తెలియజేశారు. ఎల్లారెడ్డి-కామారెడ్డి రహదారిపై లింగంపల్లి (ఖుర్దు) వద్ద కూలిపోయిన వంతెనను ఆ యన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన నియోజకవర్గంలో జరిగిన రహదారుల నష్టం, చెరువులు, పంటలకు జరిగిన నష్టాన్ని ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆయనకు వివరించారు. పాముల వాగు వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు మదన్‌మోహన్, లక్ష్మీకాంత్‌రావు, మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి, కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నారాగౌడ్, సీనియర్ నాయకుడు కాశీరాం యాదవ్ ఉన్నారు.


ఫొటో ఎగ్జిబీషన్‌ను పరిశీలిస్తున్న సీఎం

ఎల్లారెడ్డిలో సీఎం పర్యటనకు
తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు


ముఖ్యమంత్రి పర్యటనకు బయలుదేరి వెళ్తున్న గాంధారి మండల కాంగ్రెస్ నాయకులు

గాంధారి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గ పర్యటనలో పాల్గొనడానికి గాంధారి మండల కాంగ్రెస్ నాయకులు గురువారం పెద్దఎత్తున ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వా రం రోజుల క్రితం కురిసిన అకాల భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి బాధితుల సమస్యలను తెలుసుకోవాడానికి సీఎం వస్తుండగా, ఈ కార్యక్రమానికి గాం ధారి మండలం నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులందరం తరలివెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ సాయికుమార్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ లక్ష్మణ్, లైన్ రమేష్, తూర్పు రాజులు, నీల రవి, బాబా, ఈశ్వర్‌గౌడ్, మదర్, గోపాల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెలిప్యాడ్ వద్ద
సీఎంకు స్వాగతం పలికిన కలెక్టర్


సీఎంకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్

తాడ్వాయి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్ర పహాడ్ శివారులోని మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి ఫామ్ హౌస్‌లో ఉన్న హెలిప్యాడ్ వద్ద గురువారం మధ్యాహ్నం దిగిన సీఎం రేవంత్ రెడ్డిని కామారెడ్డి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. సీఎం వెంట రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దాసరి సీతక్క, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావు, జుక్కల్ శాసనసభ్యులు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న పరీక్షలు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నా యి. గురువారం ఉదయం జరిగిన ఎంఏ, ఎం కాం, ఎంఎస్సీ, ఎంబీఏ, ఎల్ఎల్‌బీ, ఇంటిగ్రేటె డ్ పరీక్షలు 2, 4వ సెమిస్టర్ పరీక్షలకు మొ త్తం 21 మందికి గాను 20 మంది హాజరుకాగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. మధ్యా హ్నం జరిగిన పరీక్షలకు 24 మందికి గాను అందరూ హాజరైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి సంపత్‌కుమార్ తెలిపారు.

● ఉదయం జరిగిన బీఎడ్/బీపీఎడ్ పరీక్షలకు 46 మందికి గాను 33 మంది హాజరుకాగా 13 మంది గైర్హాజరయ్యారు.

● ఉదయం జరిగిన ఎంఎడ్ 1, 2, 3, 4 సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలకు 4 విద్యార్థులకు అందరూ హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 29 మందికి గాను 27 మంది హాజరుకాగా 2 విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి పేర్కొన్నారు.

అధ్వానంగా మారిన రాచూర్ రోడ్డు


అధ్వానంగా మారిన రాచూర్ రోడ్డు

మద్నూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షానికి మండలంలోని రోడ్లన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. రాచూరు గ్రామానికి వెళ్లే రహదారి బురదమయంగా మారడంతో పాటు గుంతలు ఏ ర్పడి గ్రామస్థులు నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణానికి గాను మూడు కోట్ల రూపాయలు నాలుగు నెలల క్రితం విడుదల చేసింది. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు ప్రా రంభించకపోవడంతో రాచూరు రోడ్డు వర్షానికి అధ్వానంగా మారి రాకపోకలు ఇబ్బంది కలుగుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు నెలల కిందట మండలంలోనీ జాతీయ రహదారి నుంచి రాచూరు గ్రామానికి 2.7 కిలోమీటర్ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం మూడు కోట్లు విడుదల చేయగా జుక్కల్ శాసనసభ్యులు తోటల క్ష్మీకాంతరావు శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇప్పటి వరకు రోడ్డు నిర్మా ణం పనులు చేపట్టకపోవడంతో గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. ఎమ్మెల్యే రహదారుల నిర్మాణం కోసం నియోజకవర్గంలో రూ.14 కోట్లు మంజూరు చేయించారు. కానీ అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల రోడ్డు పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం, రాచూర్ గ్రామం జాతీయ రహదారికి మూడు కిలో మీటర్ల దూరంలోనే ఉంటుంది. అటువంటి గ్రామానికి ఇంతవరకు రహదారి పనులు చేపట్టకపోవడంపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రహదారి పనులు చేపట్టాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా మూలమలుపులు


ఇస్సాపల్లి సమీపంలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు


అంకాపూర్ శివారులో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు

- అజాగ్రత్తగా ఉంటే అంతే సంగతులు...

ఆర్మూర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ ప్రాంతంలోని పలు గ్రామాల్లో మూలమలుపులు ప్రమాదకరంగా తయారయ్యాయి. పిప్రి, మగ్గిడి గ్రామాల మధ్య ఆలూర్, గుత్ప గ్రామాల మధ్య మూలమలుపులు వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి. అదే విధంగా కోమన్‌పల్లి, జలాల్‌పూర్ గ్రామాల వద్ద మూల మలుపు ప్రమాదకరంగా ఉంది. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి నుంచి అంకాపూర్ వెళ్లే మార్గంలో ఉన్న మూల మలుపులతో అజాగ్రత్తగా వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇస్సాపల్లి వైపు నుంచి రైతులు తాము పండించే పంటలను అంకాపూర్ మార్కెట్‌కు ఇదే రోడ్డు గుండ తీసుకువెళ్తుంటారు. ఇదీ సమీపదారి కావడంతో తరచు ఈ మార్గం గుండానే ప్రయాణం చేస్తుంటా రు. అంతేగాకుండా తమ గ్రామశివారులోని వ్యవసాయ క్షేత్రాలకు నిత్యం వెళ్తుంటారు. రెండు గ్రామాల మధ్య తారురోడ్డు కొత్తగా వేసినప్పటికీ మూల మలుపులను సరిచేయకపోవడంతో ప్రమాదకరం గా ఉన్నాయి. వీటికి తోడు రోడ్లకు ఇరువైపుల చెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా పోయే అవకాశం ఉంది. అదే విధం గా ఈ దారి వెంబడి రోడ్ల పక్కన వ్యవసాయ బావులు సైతం ఉన్నాయి. బావుల వద్ద చిన్నపాటి సూచికబోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాల్సి వస్తోంది. అలాగే కొంత మేర రోడ్డు దిగువన ఉండడంతో వర్షాకాలంలో గుత్పనీరు విడుదల చేసే సమయంలో రాకపోకలకు ఇబ్బందిగా మారుతుంది. మూలమలుపులు ఉన్న చోట ఆర్‌అండ్‌బీ అధికారులు స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయిస్తే ప్రజలను ప్రమాదబారి నుంచి కాపాడినవారవుతారు. రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న చోట సెఫ్టీవాల్స్ ఏర్పాటు చేస్తే ప్రజల కు రక్షణగా ఉంటుంది. దీంతో పాటు మండలంలోని చేపూర్, లక్కో ర గ్రామాల్లో శివారులోని జాతీయరహదారిపై సైతం మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. ఆర్మూర్ నుంచి పిప్రి కి వెళ్లే మార్గంలో ప్రభుత్వ కళాశాల మూలమలుపు ప్రమాదకరంగా తయారైంది. ఈ స్థలంలో గతంలో పలుమార్లు ప్రమాదాలు జరిగాయి.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి..

రోడ్ల మూలమలుపుల వద్ద సూచికబోర్డులు ఏర్పాటు చేయిస్తే ప్రమాదాలు జరుగకుండా కొంత మేరకైన నివారించవచ్చు. ప్రమాదకరమైన మూలమలుపులు ఉన్నాయని గుర్తు చేస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దీని ద్వారా వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకుంటారు.

స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయాలి..

ఇస్సాపల్లి - అంకాపూర్ గ్రామాల మధ్య మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. గతంలో పలుమార్లు ప్రమాదాలు జరిగి పలువురు గాయాల బారినపడ్డారు. సంబంధిత అధికారులు స్పీడ్ బ్రేకర్‌లు ఏర్పాటు చేయాలి. అదే విధంగా కొన్ని చోట్ల సెఫ్టీవాల్స్ నిర్మిస్తే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వరద నష్ట పరిహారం ఇవ్వండి

● సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా నేతల వినతి


సీఎంను కలిసిన జిల్లా నాయకులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గత నెల 28న కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలో భారీగా వరద నష్టం జరిగిందని త్వరగా నష్టపరిహారం ఇవ్వాలని జిల్లాకు చెందిన నాయకులు కామారెడ్డికి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు 10 రోజుల్లో ఇరిగేషన్, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, రోడ్లు భవన శాఖ అధికారులతో హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించి, నష్ట పరిహారం ఇస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంతో పాటు బోధన్ నియోజకవర్గంలో ఎక్కడడెక్కడ వరద వల్ల నష్టం జరిగిందో వరద భాదితులకు ప్రభుత్వం ఆదుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. సీఎంతో పాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన వారిలో ఉర్దూ అకాడమి ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, ముప్ప గంగారెడ్డి, మునిపల్లి సాయరెడ్డి, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

» కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
» వీసీలో ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష

సుభాష్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లతో భూభారతిపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్‌లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. సాదా బైనామా, పీవోటీలకు సంబంధించిన అప్లికేషన్‌లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ఆదేశించారు. కాగా, హెల్త్ సబ్ సెంటర్ల భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లకు సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన, పశు సంపద కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద వెంటనే పరిహారం అందేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకునేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఏకమొత్తంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ పథకం కింద వచ్చే దరఖాస్తులను విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవో లకు పంపించాలని తహసీల్దార్లకు సూచించారు. గ్రామ పాలన అధికారులుగా ఎంపికైన వారు నియామక పత్రాల కోసం ప్రత్యేక బస్సులలో సకాలంలో హైదరాబాద్ హైటెక్స్ చేరుకునేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

గణేష్ శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గణేష్ శోభాయాత్ర కోసం పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్‌లలోని అన్ని గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని డివిజన్‌ల పరిధిలో ప్రధాన నిమజ్జన మార్గాల్లో సుమారు 1300 మందికి పైగా పోలీస్ సిబ్బందిని నియమించామన్నారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టమ్‌లు నిర్ణీత స్థాయిలో ఉపయోగించాలన్నారు. డీజేలు పూర్తిగా నిషేధించామన్నారు. అత్యవసర సమయాల్లో 100 డయల్ చేయాలని పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659700 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఏర్పాట్లను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్

నగరంలోని గణేష్ నిమజ్జన ఏర్పాట్లను నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్ పరిశీలించారు. బోర్గాం, మాధవనగర్ చెరువులను పరిశీలించారు. గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

ధర్పల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో ముంపుకు గురైన వాడి గ్రామంలో గురువారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు డిచ్‌పల్లి క్రిస్టియన్ మెడికల్ కాలేజీ అండ్ ఆసుపత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేష్ కులాచారి విజ్ఞప్తి మేరకు వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక వర్షాలతో ప్రజలకు చర్మవ్యాధులు, అంటువ్యాధులు, అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోషక పదార్థాలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ శిబిరంలో వైద్యులు విక్రమ్‌రెడ్డి, వినోద్‌కుమార్, శ్రీశైలం, రాందాస్, మధుకర్, హేమ, చక్రపాణి, భక్తసింగ్, ప్రతిభలు రోగులను పరీక్షించారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు మహిపాల్, కర్క గంగారెడ్డి, మోహన్‌రెడ్డి, రవీందర్, నరిచంద్, అమృనాయక్, సేవాలాల్, తిరుపతి, శ్రీకాంత్, సాగర్, సందీప్‌లు పాల్గొన్నారు. 200 మందికి వైద్య పరీక్షలు జరిపారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది: డీఈవో

సుభాష్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలో అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మారుతినగర్‌లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో అంధుల, మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠాలు బోధించడమే కాకుండా వారిలో మంచి లక్షణాలైన సేవాలక్షణాలు, సానుభూతి, సహనం ఉన్నవారే మంచి ఉపాధ్యాయులుగా ఎదుగుతారని అన్నారు. పాఠశాల ప్రాథమిక దశలో విద్యార్థులకు బోధించడం చాలా కఠినతరం అని అందులో దివ్యాంగులకు విద్యను బోధించడం చాలా క్లిష్టమైన విషయం అన్నారు. స్నేహ సొసైటీ దివ్యాంగులకు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇందులో జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి రసూల్‌బీ, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, సునీత, రాజేశ్వరి, విమల, సౌందర్య, ఓంకార్‌లక్ష్మి, స్వాతి, సందీప్‌లను సన్మానించారు.

కళా ఉత్సవ్ 2025 విజేతల ప్రకటన

సుభాష్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3, 4 తేదీల్లో నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీల విజేతలను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ప్రకటించారు. నగరంలోని బాలభవన్‌లో ఈ పోటీలను నిర్వహించారు. గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విజేతలను డీఈవో అశోక్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థులు జిల్లా తరపున కళా ఉత్సవ్ పోటీలో పాల్గొంటారని తెలిపారు.

గణపయ్యకు ఘనమైన పూజలు

నిజామాబాద్ కల్చరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రుల సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో గురువారం పాల్గొన్నారు. నగరంలోని సీతారాంనగర్ కాలనీ, మహాలక్ష్మినగర్, గౌతంనగర్, కాలనీలలోని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాల ఐక్యతే దేశ సమైక్యతకు మూలం అని అందులో భాగంగానే జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. బాలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ మహారాజ్‌ల స్ఫూర్తితో సనాతన హిందూ ధర్మ రక్షణకై యావత్ హిందూ సమాజాన్ని ఒకటి చేయడానికి యువతి,



గణనాథుని వద్ద నిర్వాహకులతో ఎమ్మెల్యే



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

యువకులు చిన్నారులంతా కలిసి భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులు నిర్వహించడం హిందువులుగా గర్వించదగ్గ విషయం అన్నారు. హిందువుల ఐక్యత ఈ తొమ్మిది రోజులే కాకుండా భవిష్యత్ లో హిందూ సమాజానికి, హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చిన హిందువులంత ఐక్యతతో జాయించాలి అన్నారు. హిందు దేవాలయాలపై హిందూవులపై జరుగుతున్నా దాడులను హిందువులంత సంఘటితం అయ్యి ఎదుర్కోవాలని సూచించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మినారాయణ, బట్టికిరి ఆనంద్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ పాల్గొన్నారు

'ఓనం'మోనమః

» తిరుమల నర్సింగ్ కళాశాలలో ఘనంగా వేడుకలు
» హాజరైన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి, తదితరులు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గత కొన్నేళ్లుగా నర్సింగ్ విద్యార్థులు విద్యనభ్యసిస్తూ కేరళ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్న తిరుమల నర్సింగ్ కళాశాల ప్రతినిధులు డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి, పద్మావతిరెడ్డి అభినందనీయులని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఓనం వేడుకల సందర్భంగా తిరుమల నర్సింగ్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థులకు విద్యాబోధన అందిస్తూ వారి సంస్కృతిని కళ్లకు కట్టే విధంగా వేడుకలు నిర్వహిస్తున్న తిరుమల నర్సింగ్ కళాశాల యాజమాన్యం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, కరస్పాండెంట్ పద్మావతిరెడ్డి పొలసాని శ్రీనివాస్, కంచెట్టి గంగాధర్, పెద్దోళ్ల శ్రీనివాస్, చిన్నోళ్ల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలోని 7వ పోలీస్ బెటాలియన్ పక్కనగల విక్టరీ పాఠశాలలో గురువారం మళయాలీలు ఓనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ గంగాధర్, ప్రిన్సిపల్ సుజ సురేష్ ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.

బీజేపీలో అప్పుడే టికెట్ల లొల్లి!

» నేతల చుట్టూ తిరుగుతూ టికెట్ల కోసం పైరవీలు
» కోర్ కమిటీదే తుది నిర్ణయం అంటున్న అధిష్ఠానం

నిజామాబాద్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ భారతీయ జనతా పార్టీలో అప్పుడే టిక్కెట్ల లొల్లి మొదలైంది. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం బీజేపీలో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య పెరిగింది. జిల్లాలో రోజురోజుకు బలంగా మారుతున్న బీజేపీకి మండల స్థాయిలో గతంలో ఎన్నడు లేని విధంగా అభ్యర్థుల మధ్య పోటీ విపరీతంగా పెరుగుతుంది. ఎవరికి వారే టిక్కెట్ల కోసం నేతల చుట్టూ తిరుగుతున్నారు. తమకే టిక్కెట్ ఇవ్వాలని నియోజకవర్గ స్థాయి నేతలతో పాటు ఎమ్మెల్యేల చుట్టూ మండల, జిల్లాస్థాయి నేతలు తిరుగుతూ ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్ సాధించి పోటీ చేయాలనే ఉద్దేశ్యంతో నేతలు నిత్యం నాయకుల చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తుంది. కొంత మంది నాయకులు టిక్కెట్లు ఇప్పిస్తానని హామీలు ఇస్తున్నట్లు అధిష్ఠానం దృష్టికి వెళ్లడంతో వారు సీరియస్ అయినట్లు తెలుస్తుంది. బీజేపీలో టిక్కెట్లు ఇచ్చేది కోర్ కమిటీయేనని ఏ నాయకుల సిఫారసు చెల్లదని అధిష్ఠానం స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. పనితీరు సర్వేల ఆధారంగానే టిక్కెట్లు వస్తాయని ఏ నాయకుడి సిఫారసు వల్ల టిక్కెట్ రాదని అధిష్ఠానం స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఏ నాయకుడు కూడా టిక్కెట్ నీకే అని హామీలు ఇవ్వవద్దని అధిష్ఠానం హెచ్చరించినట్లు తెలుస్తుంది. జిల్లాలో రోజురోజుకు బలం పెంచుకుంటున్న బీజేపీ పార్టీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌కు ముందే టిక్కెట్ల లొల్లి కొత్త పంచాయతీని తీసుకువచ్చింది. కోర్ కమిటీ మాత్రమే ఎవరికి టిక్కెట్ ఇవ్వాలో నిర్ణయిస్తుందని పోటీ చేయాలనుకునే ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని కోర్ కమిటీ ముందుకు తీసుకెళ్లి పార్టీ అధిష్ఠానం నిర్ణయించిన వారికే టిక్కెట్లు దక్కుతాయని పార్టీ పెద్దలు స్పష్టమైన సంకేతాలు ఇవ్వగా ఇప్పటికే కొంత మందికి నియోజకవర్గ స్థాయి నాయకులు మీకు టిక్కెట్లు వస్తాయని చెప్పిన మాటలు ఇప్పుడు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలుస్తుంది. తమ అనుచరులకు, తన అనుయాయులకు టిక్కెట్లు దక్కుతాయని ఆశ పెట్టుకున్న పెద్ద నాయకులకు అధిష్ఠానం పెద్ద షాకే ఇచ్చినట్లు తెలుస్తుంది. ఎవరు కూడా టిక్కెట్ల విషయంలో హామీలు ఇవ్వవద్దని అధిష్ఠానం స్పష్టంగా తెలిపినట్లు జిల్లా పార్టీలో చర్చ జరుగుతుంది. దీంతో ఇప్పటికే హామీలు ఇచ్చిన నేతలు తమ అనుచరులకు, హామీలు ఇచ్చిన వారిని సముదాయిస్తున్నట్లు తెలుస్తోంది.

పంటల పరిశీలన

ధ్వంసమైన పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

ఇందల్వాయి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి):మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ అధిక వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను గురువారం పరిశీలించారు. మండలంలో నష్టపోయిన పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు సర్వే నిర్వహించారు. రైతుల నష్టపోయిన వ్యవసాయ పంటల వివరాలను ప్రభుత్వానికి అందజేస్తా మన్నారు. ఎల్లారెడ్డి పల్లె గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘమును తనిఖీ చేసి రైతులకి నానో యూరియా పై అవగాహన కల్పించారు. నానో యూరియా వాడకం వలన పర్యావరణ పరిరక్షణ మరియు పోషక విలువల సామర్థ్యం పెరుగుతుందని, నేలకు మరియు పంట కి మేలు చేకూరుతుందని చెప్పడం జరిగిందన్నారు. నానో యూరియా వాడడం వలన మొక్కకి నత్రజని సమర్థవంతంగా అందిస్తుందని, పంట దిగుబడి కి దోహత పడుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.



టీఎల్ఎం మేళాను తిలకిస్తున్న డీఈవో అశోక్

అర్థమయ్యే రీతిలో బోధించాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

బోధన్, సెప్టెంబరు4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించాలని డీఈవో అశోక్ అన్నారు. గురువారం బోధన్ మండల స్థాయిలో టీఎల్ఎం ప్రదర్శించిన మేళాను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. మండలంలో నిర్వహించిన టీఎంఎల్‌ను ప్రతీరోజు పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులను మదింపు చేసుకుంటూ విద్యార్థులు అన్ని సామర్థ్యాలు సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం గెలుపొందిన వారికి ప్రసంశ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.



అన్నదానం చేస్తున్న కలెక్టర్, సీపీ

ఐడీవోసీలో గణపతికి పూజలు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి):వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా సమీకృత కార్యాలయ సముదాయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, పోలీస్ కమీషనర్ సాయిచైతన్య గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వయంగా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్య భక్తులకు ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అంకిత్, కిరణ్‌కుమార్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

కలెక్టరేట్‌లో స్కేటింగ్

సుభాష్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి):నూతన కలెక్టరేట్ సముదాయంలో స్కేటింగ్ శిక్షణ కోసం అవకాశం కల్పించిన కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డికి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. స్కేటింగ్ క్రీడాకారులకు శిక్షణ కోసం అనువైన స్థలం లేకపోవడంతో జిల్లా నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో స్థలం ఉండటంతో క్రీడాకాధికారి కలెక్టరేట్‌ను కలిసి అవకాశం ఇవ్వాలని కోరారు. దీంతో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి శిక్షణ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో స్కేటింగ్ క్రీడాకారులు శిక్షణ చేశారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు జిల్లా క్రీడాకారులు

సుభాష్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్ బాలబాలికల యోగా పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా యోగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు యోగా రాంచందర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హాల్‌లో యోగా పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభకనబర్చిన 20 మంది యోగా క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు తెలిపారు. సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఏడుగురిని, బాలుర విభాగంలో ఐదుగురిని, జూనియర్ బాలికల విభాగంలో నలుగురిని, బాలుర విభాగంలో నలుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా జట్టుకు కోచ్‌గా ఉమారాణి, శివకుమార్‌లు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ ఎంపిక పోటీలో యోగా అధ్యక్షుడు ఎక్కొండ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బాలశేఖర్, కార్యనిర్వాహణ కార్యదర్శి ఎం.సంగీత, కోశాధికారి భూమాగౌడ్, సంయుక్త కార్యదర్శులు రఘువీర్, గంగాధర్, సభ్యులు జ్యోతి, రసజ్ఞ, తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకునికి ఉత్తమ అవార్డు

ధర్పల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బోయినిపల్లి ప్రభాకర్‌కు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అధ్యాపక అవార్డు ప్రకటించినట్లు కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల విద్యాశాఖ కమీషనర్ ఈ మేరకు సమాచారాన్ని అందించారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళా వేదికలో నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రభాకర్ అవార్డును స్వీకరించనున్నట్లు ఆమె చెప్పారు. ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైన ప్రభాకర్‌ను ఈ సందర్భంగా ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

అండగా ఉంటాం..

(3వ పేజీ తరువాయి)

జిల్లాల ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో వరదల వల్ల నెలకొన్న నష్టాలపై ప్రజాప్రతినిధులు అధికారులు సిద్ధం చేయాలన్నారు. కలెక్టరేట్‌లో వరద నష్టంపై ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.

పోచారం ప్రాజెక్టు శాశ్వత అభివృద్ధికి ప్రణాళికలు

జిల్లాలో 103 ఏళ్ల కిందట రూ.26లక్షలతో కట్టిన పోచారం ప్రాజెక్ట్ ఎంతపెద్ద ఉపద్రవం వచ్చిన తెగకుండా ఉందని ఇంక గత ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్ట్‌ల గురించి తాను మాట్లాడదలుచుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పోచారం ప్రాజెక్ట్ వరదలకు తట్టుకుని నిలబడి ఇక్కడి ప్రజలను కాపాడిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌కు తాత్కాలిక మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు.

కామారెడ్డిలో వరదలు సృష్టించిన బీభత్సం అంతా ఇంతాకాదని, బాధితులను ఆదుకుంటామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క అన్నారు. వరదల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఆయా శాఖల మంత్రులతో పాటు ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. తక్కువ సమయంలో భారీ వర్షాలు కురువడం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ వచ్చాయని దీంతో కామారెడ్డిలో తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. వరదలతో ప్రజలకు కలిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు తగిన విధంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కోరారు.

బల్దియాకు 'అవినీతి చెదలు'

(3వ పేజీ తరువాయి)

ఆ విభాగంలో పనిచేసేందుకు అధికారులు, ఉద్యోగులు పోటీ పడుతుంటారు. కిందిస్థాయి నుంచి మొదలుకొని డిప్యూటీ కమిషనర్ స్థాయి వరకు స్థాయిని బట్టి రేటును నిర్ణయించి ప్రతీ పనికి కార్పొరేషన్‌లో డబ్బులు వసూలు చేస్తున్న తంతు గత కొన్నేళ్లుగా సాగుతోంది. కింది స్థాయి సిబ్బందిని ఏజెంట్లుగా పెట్టుకొని పెద్ద స్థాయి అధికారుల వరకు వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. బుధవారం ఏసీబీ దాడిలో పట్టు బడిన సీనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జి ఆర్ఐ శ్రీనివాసచారి తన వాంగ్మూ లంలో వసూళ్లలో పెద్దస్థాయి అధికారులు ఉన్నట్లు చెప్పడం ఆ శాఖలో అవినీతి ఏ విధంగా రాజ్యం ఏలుతుందో స్పష్టమవు తోంది. ఏసీబీ దాడి నుంచి తృటిలో తప్పించుకున్న ఓ ఉన్నతాధికారితో పాటు రెవెన్యూ విభాగంలో కీలకంగా ఉన్న అధికారులకు తన అవినీతిలో భాగం ఉన్నట్లు శ్రీనివాసచారి తన వాంగ్మూలంలో ఏసీబీ అధికారులకు చెప్పినట్లు సమాచారం.

సరేండర్ లేదా సస్పెండ్ చేస్తా.. సిబ్బందికి కమిషనర్ వార్నింగ్

నిజామాబాద్ నగర పాలక సంస్థలో తరచూ ఏసీబీ దాడులు జరుగుతుండటంతో కమిషనర్ దిలీప్‌కుమార్ అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. గురువారం ఆయన రెవెన్యూ విభాగంలోని బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, రెవెన్యూ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విధులు సక్రమంగా నిర్వహించకపోతే సరేండర్ లేదా సస్పెండ్ చేస్తానని హెచ్చరిం చారు. మూడు నెలల పెండింగ్ ఫైళ్లను ఏ కారణంతో ఆపారో వివరాలు తెలియజేయాలని అయన సిబ్బందికి తెలియజేశారు. అవినీతి అక్రమాలకు తావులే కుండా కార్పొరేషన్‌లో సామా న్యులకు అందుబాటులో ఉండే లా సేవలు అందించాలని ఆయ న ఉద్యోగులను, అధికారులను కోరారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

సుభాష్‌నగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గణేష్ నిమజ్జన ఏర్పాట్లను నగర పాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్ పరిశీలించారు. నగరంలోని గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో రోడ్లను పరిశీలించారు. అనంతరం నగర శివారులోని బోర్గాం, మాధవనగర్ చెరువులను పరిశీలించారు. గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు నిమజ్జన ప్రాంతాల్లో చెత్తను తొలగించాలని కోరారు.



సినిమా గైడ్

దేవి : కొత్తలోక (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఘాటి (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : భాగి-4 (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్ : మదరాసి (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 : మదరాసి (10.45, 7.20, 10.30)
: కొత్తలోక (1.35) : లిటిల్ హార్ట్స్ (4.30)
స్క్రీన్-2 : భాగి-4 (హిందీ) (10.50, 4.35, 10.35)
: ది కంజూరింగ్ లాస్ట్ రైట్స్ (ఇంగ్లీష్) (2.00) : కొత్తలోక (7.40)
స్క్రీన్-3 : ఘాటి (10.50, 1.30, 10.30)
: ది బెంగాల్ ఫైల్స్ (హిందీ) (4.15)
: ది కంజూరింగ్ లాస్ట్ రైట్స్ (ఇంగ్లీష్) (7.55)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1 : ది కంజూరింగ్ లాస్ట్ రైట్స్ (తెలుగు) (10.10, 1.05)
: ది బెంగాల్ ఫైల్స్ (హిందీ) (4.00)
: ది కంజూరింగ్ లాస్ట్ రైట్స్ (ఇంగ్లీష్) (8.05, 11.00)
స్క్రీన్-2 : మదరాసి (10.00)
: ఘాటి (1.25, 7.45, 11.00) : కొత్తలోక (4.40)
స్క్రీన్-3 : లవ్ యూ రా (10.35) : మదరాసి (1.15)
: పరం సుందరి (హిందీ) (4.40) : భాగి-4 (హిందీ) (7.35)
: ది బెంగాల్ ఫైల్స్ (హిందీ) (10.50)
స్క్రీన్-4 : భాగి-4 (హిందీ) (10.00, 1.15) : లిటిల్ హార్ట్స్ (4.30)
: మదరాసి (7.15) : కొత్తలోక (10.40)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,09,400	రూ.1,01,010	రూ.1300

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.170	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	రూ.175	రూ.265	రూ. 285

